'సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే నైతిక హక్కు భాస్కర్ రెడ్డికి లేదు'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామిడి రామిరెడ్డి

బడంగ్‌పేట్, మే 16: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై కాంగ్రెస్ నాయకుడు దేపా భాస్కర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ పార్టీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి హెచ్చరించారు. బడంగ్ పేట్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. భాస్కర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ రెడ్డి లేని విషయాలపై బురద జల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే అర్హత ఆ నాయకుడికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ నాయకులను గెలిపించగల సామర్థ్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రొటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు భాస్కర్ రెడ్డి లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎక్కడ ప్రొటోకాల్ పాటిస్తున్నారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేఎల్ఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏ హోదాతో ఇస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. సబితా ఇంద్రారెడ్డి పేదల అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు ప్రజలు సరైన సమయంలో సమాధానం చెప్తారని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, భీమిడి జంగారెడ్డి, దీపాల్లాల్ చౌహాన్, సాజిత్, రామ్ నరసింహ గౌడ్, సామ సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బొర్ర మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన త్రినేత్రాంజనేయ స్వామి జాతర

వనస్థలిపురం, మే 16 : సాహెబ్‌నగర్‌లోని ప్రఖ్యాత త్రినేత్రాంజనేయ దేవస్థానం జాతర శుక్రవారంతో ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. చివరిరోజు సామ ధర్మారెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ శ్రీనివాస్, ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్, నాగరాజు గౌడ్, నాంపల్లి నాగరాజు, బాలరాజు, కొంగరి మహేష్, సందీప్, నారాయణ, భిక్షపతి, కాశీనాథ్, గంగం శివశంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రతతో డెంగ్యూ నివారణ

- అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి
- జాతీయ డెంగ్యూ దినోత్సవం



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, తదితరులు

మన్సూరాబాద్, మే 16: ఇంటి పరిసరాల్లో ఉండే కుండీలు, పాత టైర్లు, ఇతర వస్తువుల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వృద్ధిని నివారించవచ్చునని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని జీహెచ్ ఎంసీ హయత్ నగర్ సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, వికారం, వాంతులు, చర్మంపై దుద్దిర్లు వంటివి డెంగ్యూ వ్యాధి లక్షణాలని.. ఇలాంటివి సంభవించినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. దోమల కారణంగా డెంగ్యూ తదితర జ్వరాలు వస్తాయని తెలిపారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చునని పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో పాటు రాత్రి వేళలో దోమతెరలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, వేణు, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులు రాంబాబు, మనీ, రవీంద్ర నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

బాధితుడి కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, మే 16: పేదలకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో రాజీవ్‌గాంధీనగర్ కాలనీలో నివాసముండే నక్క స్వామికి హార్ట్ ఆపరేషన్ అయిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన 28 వేల 500 రూపాయల చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రపురి కాలనీలో కార్పొరేటర్

ఎల్బీనగర్ చంద్రపురి కాలనీ కమిటీ హాల్‌లో నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమానికి మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని డెంగ్యూ రహితంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి, వేమారెడ్డి పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలతో

అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం

బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట్, మే 16: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి హెచ్చరించారు. ప్రధాన కూడలిలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్న వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు వివాదంలో ఉన్న తర్వాత ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని, ఉన్నప్పటికీ వాటిని అతిక్రమించి నిర్మాణాలు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు నాదర్గుల్ ప్రధాన కూడలిలో నిర్మాణం చేస్తున్న వాటిని తొలగిస్తామని ఆమె అన్నారు. కోర్ట్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ సిబ్బంది పనులు నిలిపివేయాలని పదేపదే చెబుతున్నా వినడం లేదన్నారు. కోర్టు ఆర్డర్ ఎవరు బేఖాతరు చేసినా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

దేశ రక్షణ సామగ్రి తయారీలో 'మిధాని' కీలక పాత్ర

సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ ఎస్వీఎస్ నారాయణ మూర్తి

సైదాబాద్, మే 16 : దేశ రక్షణ సామగ్రి రంగంలో స్వాలంబన, స్థిరత్వాన్ని నిర్ధారించడానికి దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కంచన్ బాగ్ కేంద్ర రక్షణ రంగ సంస్థ మిశ్రా ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డాక్టర్ ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి అన్నారు. మిధాని ప్రాంగణంలో శుక్రవారం రక్షణలో స్వదేశీకరణను ప్రోత్సహించడానికి (ఎమ్మెస్ ఏంఈ) జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్మల్ భారత్ చొరవలకు అనుగుణంగా రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మిధానిలో స్వదేశీకరణను ప్రోత్సహించడానికి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యూహాత్మక లోహాల స్వదేశీకరణలో ఎమ్మెస్ఎంఈల కీలక పాత్ర పోషించాలని, రక్షణ ప్రాజెక్టుల కోసం దిగుమతి చేసుకుంటున్నాయని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని మిధానిని బలోపేతం చేయాలన్నారు. మిధాని (ప్రోడక్ట్ మార్కెటింగ్) డైరెక్టర్ టి. ముత్తుకుమార్ మాట్లాడుతూ, మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్మల్ భారత్ కార్యక్రమాలకు మిధాని తిరుగులేని శక్తిగా అభివృద్ధి సాధించిందన్నారు. వ్యూహాత్మక పదార్థాల తయారీలో, ఆవిష్కరణలో, సామర్థ్యం అభివృద్ధి పరచడానికి నిరంతర సహకారం అవసరమన్నారు. మిధాని (ఫైనాన్స్) జనరల్ మేనేజర్ కే. మధుబాల, ఏజీ తదితరులు ప్రసంగించారు.

ప్రభుత్వ పెన్షనర్స్ కుటుంబ వెల్ఫేర్

అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

శివారెడ్డి, సుధాకర్ రావును సన్మానిస్తున్న రామచంద్రరావు

ఆర్కే పురం, మే 16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కుటుంబ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-2027 సంవత్సరానికి గాను కార్యవర్గ ఎన్నికలు కొత్తపేటలోని సంఘం కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగిందని ఎన్నికల అధికారి జీవీ హనుమంతు రావు తెలిపారు. అధ్యక్షుడిగా ఎం. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టీ. సుభాకర్ రావు, కోశాధికారిగా వై .యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులుగా 5 మంది, కార్యదర్శులుగా 6 మంది, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా 20 మంది, ఈసీ మెంబర్స్ ఎన్నికైనట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు శనివారం ఉదయం 11 గంటలకు కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావ్ భవనంలో నిర్వహించే సర్వ సభ్య సమావేశంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా రామచందర్రావు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహా రావు, గోపాల్ రెడ్డి, పూర్ణచందర్రావు, కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, మే 16 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అస్మాన్‌ఘడ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ లక్ష్మీ నగర్, 11 కేవీ గడ్డి అన్నారం బ్యాంక్ కాలనీ, 11 కేవీ ఆర్టీఏ ఆఫీస్, 11కేవీ మలక్ పేట, 11కేవీ టీవీ హాస్పిటల్, 11కేవీ ఆనంద్ నగర్, 11కేవీ పల్టన్, 11కేవీ నెహ్రూ నగర్, 11కేవీ రైయిన్ బజార్ ఫీడర్ల పరిధలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, 11కేవీ ఆనంద్ బిస్కెట్ ఫ్యాక్టరీ, 11కేవీ గడ్డి అన్నారం, 11కేవీ సిరిపురం కాలనీ, 11కేవీ హౌసింగ్ బోర్డ్ కాలనీ, 11కేవీ జఫ్రీ హాస్పిటల్, 11కేవీ ఆర్య సమాజ్, 11కేవీ ఈద్గా, 11కేవీ ఎస్పీహెచ్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా పీడర్ల ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బడంగ్‌పేట్‌లో...

బడంగ్‌పేట్, మే 16: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ నాగిరెడ్డి తెలిపారు. సీఎంఆర్ ఫీడర్ 11 కేవీ పరిధిలోని రామిడి హిల్స్, బీబీఆర్ కాలనీ, వైయస్సార్ కాలనీ, ఎస్ఎస్ రెడ్డి కాలనీ, విశాఖ నగర్, రాజీవ్ గృహకల్ప, మారుతీ నగర్, సప్తగిరి కాలనీ, వసంత విహార్, చంద్ర విహార్ కాలనీలలో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. బడంగ్ పేట్ ఫీడర్ 11 కేవీ పరిధిలో హుడా కాలనీ, లెనిన్ నగర్, డబుల్ బెడ్ రూమ్, రైతు బజార్, గండారెడ్డి కాలనీ, భీష్మ నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ సాయి గోకుల్ కాలనీ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. జనప్రియ ఫీడర్ 11 కేవీ పరిధిలోని ఎస్ఎల్ఎస్ కాలనీ, అయోధ్య నగర్, జనప్రియ మహానగర్, తిరుమల్ నగర్, వినాయక హిల్స్ ఫేస్ 1, ఫేస్ 2, ఫేస్ 3, స్వేచ్ఛ నివాస్ కాలనీలలో మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేసవికాలం యాక్షన్ ప్లాన్‌లో భాగంగానే విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. మరమ్మతులు పూర్తికాగానే యథావిధిగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

ఆర్కేపురం పరిధిలో...

ఆర్కే పురం, మే 16 : గౌరెల్లి, లక్ష్మీ గణపతి, ఎల్బీనగర్, సిరీస్, ఇంద్రానగర్, హనుమాన్ నగర్, సాయి నగర్, గొట్టేటి ఫంక్షన్ హాల్, మోహన్ నగర్, ఆర్కే పురం 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్ శాఖ అధికారి తెలిపారు. గౌరెల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గౌరెల్లి విలేజ్ పరిసర ప్రాంతాలు. లక్ష్మీ గణపతి ఫీడర్ పరిధిలో జే కన్వెన్షన్ హాల్, లక్ష్మీ గణపతి కాలనీ పరిసర ప్రాంతాలు. ఎల్బీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి వరకు సరస్వతి నగర్, చింతలకుంట, సూర్యోదయ కాలనీ పరిసర ప్రాంతాలు. సిరీస్ ఫీడర్ పరిధిలో సెంట్రల్ బ్యాంక్ కాలనీ, సూర్యోదయ కాలనీ, సరస్వతి నగర్, మారుతి నగర్, హకీమా బాద్ కాలనీ పరిసర ప్రాంతాలు. ఇంద్రానగర్ ఫీడర్ పరిధిలో ఇంద్రానగర్, అనిత నగర్, ప్రగతి నగర్, రాఘవేంద్ర కాలనీ, తంగిరిల్ల హోమ్స్ పరిసర ప్రాంతాలు. హనుమాన్ నగర్ ఫీడర్ పరిధిలో సాయి నగర్ రోడ్ నెంబర్ 1,2,3 , చాణిక్యపురి కాలనీ, హనుమాన్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాలు. సాయి నగర్ ఫీడర్ పరిధిలో చాణిక్యపురి కాలనీ, సాయి నగర్ రోడ్ నెంబర్ 1, 2 పరిసర ప్రాంతాలు. గొట్టేటి ఫంక్షన్ హాల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాక్ టౌన్ రోడ్ నెంబర్ 1,2, 3, సాయి నగర్, లలితా నగర్ పరిసర ప్రాంతాలు. మోహన్ నగర్ ఫీడర్ పరిధిలో మోహన్ నగర్, స్నేహపురి కాలనీ పరిసర ప్రాంతాలు. ఆర్కే పురం ఫీడర్ పరిధిలో ఇంద్రానగర్, సౌభాగ్యపురం, ఆర్కే పురం, టెలిఫోన్ కాలనీ పరిసర ప్రాంతాలు. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

అభివృద్ధి చేయలేని సీఎం రాజీనామా చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్ శర్మ

బడంగ్ పేట్, మే 16: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. మహేశ్వరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ శర్మ మాట్లాడుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేయాలని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి కానీ, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ అభివృద్ధికి బాటలేస్తున్న సబితా ఇంద్రారెడ్డి ఎందుకు రాజీనామా చేస్తారని ఆయన అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన దాంట్లో వాస్తవం లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి తప్ప 16 నెలల నుంచి పాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని సవాల్ విసిరారు. గతంలో కేసీఆర్ కేటాయించిన నిధులే నేటికీ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన చరిత్ర సబితా ఇంద్రారెడ్డికి ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను గ్రహించకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని అడిగినందుకు సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలా అన్నారు. రైతుబంధు రైతులకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు సబితా ఇంద్రారెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో కాంగ్రెస్ నాయకులు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. అభివృద్ధి జరిగింది అనడానికి మా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఇంటికి పంపిస్తామని స్పష్టం చేశారు. పైసలు లేవని, ఎవరు దగ్గరకు రానివ్వడం లేదని, రాష్ట్రం దివాలా తీసింది అని దివాలా కోరు మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక సబితాఇంద్రారెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఇస్తామని, స్కూటీలు ఇస్తామని, తులం బంగారం ఇస్తామని, ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తామని తప్పుడు వాగ్దానాలు చేసినందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేయాలన్నారు. 16 నెలలలోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేక కాంగ్రెస్ పార్టీ కాడి ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కరు ప్రశాంతంగా లేరన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న సబితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేప భాస్కర్ రెడ్డి లాంటి నాయకులు సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఆయన ఎలాంటి వారో ప్రజలకు తెలుసునన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, సహకార సంఘం చైర్మన్ పాండు యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, నరసింహ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనందం, కృష్ణ యాదవ్, నవీన్, తదితరులు ఉన్నారు.

ఆయుర్వేద వైద్యుడు పొదిలి రాజుకు ఘన సత్కారం

పొదిలి రాజును సత్కరిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్ రావు, దైవజ్ఞ శర్మ, తదితరులు

సైదాబాద్ మే 16 : ఆర్ట్ ఆఫ్ లివింగ్, గ్రీస్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు ఇంటర్నేషనల్ అవార్డ్స్- 2025 సన్మాన పురస్కారాన్ని సైదాబాద్‌కు చెందిన ఆయుర్వేద వైద్యుడు పొదిలి రాజుకు అందజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ప్రముఖ సంఖ్య శాస్త్రవేత్త జ్యోతిష్యుడు దైవజ్ఞ శర్మ, బహుముఖ కళాకారులు నాదమునుల రామారావు అతిథులు హాజరై పొదిలి రాజును శాలువాతో సత్కరించి అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్యుడిగా ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను గుర్తించి అవార్డును అందజేయడం సంతోషకరంగా ఉందని, ఈ సత్కారంతో సమాజ సేవా బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి

కందుకూరు, మే 16 : లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ పి. మహేందర్ కుమార్ రెడ్డి తెలిపారు. నూతన గవర్నర్‌గా నియమితులు కావడంతో ఆయనను శుక్రవారం మండల కేంద్రంలోని భూలక్ష్మి మెమోరియల్ ఆస్పత్రిలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, కోశాధికారి కూంచకూరి వెంకటేశ్వర్లు గుపా శాలువాలు మెమొంటోను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలను గుర్తించి, వారిని ఆదుకోవాలని, లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పేదలకు ఇప్పటికే ఉచితంగా వైద్యశిబిరాలతో పాటు కంటి వైద్య శిబిరాలు, ఉచితంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సేవా దృక్పథంతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు తాళ్ల లింగం, నాయకులు కళ్లెం సుధాకర్ రెడ్డి, సురసాని భూమి రెడ్డి, చెన్నారెడ్డి, పడమటి శ్రీధర్ రెడ్డి, శామ్యేల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నేదునూరులో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తున్న వైస్ మాజీ ఎంప